క్లుప్తంగా

22న ధ్వజస్తంభ పునఃప్రతిష్ట



వీఅన్నవరం(వీరులపాడు): మండలంలోని వీఅన్నవరంలో వేంచేసియున్న ప్రసన్నాంజనేయ స్వామివారి జీవ ధ్వజస్తంభ పునఃప్రతిష్టా కార్యక్రమాలను ఈనెల 22వతేదీ ఉదయం 11.47గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వల్లాపురి రామకోటేశ్వరరావు తెలిపారు. ధ్వజస్తంభం సోమవారం గ్రామానికి చేరుకోగా, గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ 19వతేదీ నుంచి ప్రతిష్టా మహోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ధ్వజస్తంభ ఏర్పాటుకు గ్రామానికి చెందిన లింగంపల్లి వెంకాయమ్మ రూ.2.50లక్షలు విరాళంగా అందజేశారని వివరించారు. సర్పంచి జమ్ముల వరబాబు, మాజీ సర్పంచ్ జమ్ముల శేషగిరిరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రూ.26వేలు ఆర్థికసాయం



ధర్మవరప్పాడుతండ(జగ్గయ్యపేట): రామ్‌కో కర్మాగారంలో రామ్‌కో సోషల్ సర్వీస్ లీగ్ ఆధ్వర్యంలో నందిగామకు చెందిన శ్రీవల్లీ పద్మావతి అమ్మవారి కోలాట నృత్యబృందానికి రామ్‌కో సిమెంట్స్ ప్రెసిడెంట్ ఆసిఫ్‌కుమార్ శ్రీవాత్సవ సోమవారం రూ.26వేల ఆర్థికసాయంగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కళాబృందంవారు కోలాట నృత్యాలు నేర్పించి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతుండటం అభినందనీయమని పేర్కొన్నారు. రామ్‌కో జనరల్ మేనేజర్ ఫరూక్ మహ్మద్, సీనియర్ డీజీఎం రామకృష్ణసాయి, కోలాట బృందం నిర్వాహకులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమం కోసమే పీఏసీఎస్‌లు



గొట్టుముక్కల(కంచికచర్ల) : రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రాథమిక సహకార సంఘాలను ఏర్పాటు చేసిందని ఎంపీ కేశినేని శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గొట్టుముక్కలలో సొసైటీ అధ్యక్షుడు ఆలోకం శ్రీనివాసరావు సోమవారం పదవీ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ సీఎం జగన్ ప్రభుత్వంలో సహకార సంఘాలన్నీ లాభాలబాటలో పయనిస్తున్నాయని కొనియాడారు. ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు మాట్లాడుతూ దేశానికి అన్నంపెట్టే రైతు సంక్షేమంకోసం సీఎం జగన్ ఎంతో కృషిచేస్తున్నారని వివరించారు. ఎంపీపీ మలక్‌బషీర్, జడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, నాయకులు గుదే అక్కారావు, జగ్గయ్య, ఆలోకం శ్రీనివాసరావు గుదే సాంబశివరావు, మంగలపూడి కోటిబాబు, ములకలపల్లి శేషగిరిరావు, తంగెళ్లమూడి రామారావు తదితరులు పాల్గొన్నారు.

14న మరమ్మతు పనులు ప్రారంభం

వేదాద్రి(జగ్గయ్యపేట): గ్రామంలో వేంచేసియు న్న యోగానంద లక్ష్మీనరసింహస్వామివారి ఆలయం వద్దనున్న టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కల్యాణ మండపం మరమ్మతు పనులకు ఈనెల 14వతేదీ ఉదయం 11గంటలకు భూమిపూజ చేస్తున్నట్లు ఆలయ ఈవో హేమలతాదేవి సోమవారం తెలిపారు. రూ.2కోట్లతో చేపడుతున్న ఈ పనులను ప్రభుత్వ విప్, టీటీడీ పాలకమండలి సభ్యుడు సామినేని ఉదయభాను, వంశపారంపర్య ధర్మకర్త హాజరై పనులను ప్రారంభిస్తారని వివరించారు.

హెల్పర్స్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చిల్లకల్లు(జగ్గయ్యపేట): చిల్లకల్లు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని రెండు అంగన్‌వాడీ హెల్ప ర్స్ పోస్టులకు అర్హులైనవారు ఈనెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో కె.లక్ష్మీభార్గవి సోమవారం కోరారు. పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదుర్రు–3వ సెంటర్ (ఎస్సీ కేటగిరీ), పేటలోని 7వవార్డు సెంటర్ (ఓసీ జనరల్)కు కేటాయించినట్లు చెప్పారు. అభ్య ర్థులు స్థానిక వివాహిత మహిళలై ఉండి పదో తరగతి పాసైనవారు దరఖాస్తు చేసుకోవాలనిన్నారు. ఇతర వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని సీడీపీవో సూచించారు.

సీఎం జగన్‌ను ఆశీర్వదించాలి



కంచికచర్లలో సీసీరోడ్లకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్



నందిగామ, చందర్లపాడు మండలాలకు ట్యాంకర్‌లను అందజేస్తున్న ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

- ఎంపీ కేశినేని నాని
- రూ.70లక్షలతో సీసీరోడ్లకు శంకుస్థాపన
- రూ.45లక్షలతో ట్యాంకర్లు పంపిణీ

కంచికచర్ల : రాష్ట్రాభివృద్ధితోపాటు పేదల సంక్షేమానికి విశేషంగా కృషిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని)పిలుపునిచ్చారు. కంచికచర్ల అంబేడ్కర్‌నగర్‌లో రూ.30లక్షలు, అరుంధతీనగర్‌లో రూ.40లక్షలతో చేపట్టిన సిమెంటురోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్‌లతో కలసి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంపీ కేశినేని మాట్లాడుతూ పేద,మధ్యతరగతి ప్రజలకు మేలు చేయాలనే తపన, ఆరాటంతోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో సీఎం జగనన్న సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ చెవిటికల్లు వద్ద కృష్ణానదిపై నిర్మించిన పైలెట్ ప్రాజెక్టు ఫిల్టర్‌బెడ్లు మరమ్మతుల విషయాన్ని సీఎం జగనన్న దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించామన్నారు. తద్వారా కంచికచర్ల, వీరులపాడు రెండు మండలాల ప్రజలకు తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు. ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, సర్పంచి వేల్పుల సునీత, ఉపసర్పంచి వేమా సురేష్‌బాబు, ఎంపీటీసీ సభ్యులు నన్నపనేని నరసింహారావు, బర్రె ఉదయ్‌కిరణ్, వేమా రోజారమణి, బండారుపల్లి నాగపుష్పలీల, ఏఎంసీ వైస్‌చైర్మన్ మాడుగుల శంకర్, సొసైటీ అధ్యక్షుడు కాలవ పెదబాబు, నాయకులు వేల్పుల శ్రీనివాసరావు, శేషం వాసుబాబు, ఎంపీడీఓ ఎ.దీప్తి, పీఆర్ ఏఈఈ టీవీ రవికుమార్, కార్యదర్శి మీర్జావలి పాల్గొన్నారు.

18మంచిట్యాంకర్లు అందజేత..

నందిగామ టౌన్: ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకే ప్రతి గ్రామానికి మంచినీటి ట్యాంకర్లను అందిస్తున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని), ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. ఎంపీ నిధులు రూ.45 లక్షలతో కొనుగోలు చేసిన 18మంచినీటి ట్యాంకర్లను సోమవారం వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ నందిగామ, చందర్లపాడు మండలాలకు తొమ్మిదేసి చొప్పున ట్యాంకర్లను అందించినట్లు చెప్పారు. ప్రజలకు మంచిచేసే విషయంలోను మొదటినుంచి పార్టీలకతీతంగా, రాజకీయాలకు తావులేకుండా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తీరుపై ప్రశంసలు..

నవ నందిగామ పేరుతో ఎమ్మెల్యే జగన్‌మోహనరావు సోదరులు చేస్తున్న అభివృద్ధిని నందిగామ ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని ఎంపీ కేశినేని నాని పేర్కొన్నారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని నందిగామ రూపురేఖలు మార్చేలా వారు పనిచేస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ కేశినేని పెద్దఎత్తున నిధులు అందించి సహకరిస్తున్నారంటూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఏఎంసీ చైర్మన్ మహ్మద్‌మస్తాన్, ఎంపీపీలు ఆకుల రంగా, గుడేటి నాగమల్లేశ్వరి, నాయకులు మంచాల చంద్రశేఖర్, గుడివాడ సాంబశివరావు, పాములపాటి రమేష్, బొల్లినేని శ్రీనివాసరావు, చాగంటి రవికిరణ్‌రెడ్డి, రామిరెడ్డి సీతయ్య, వైఎస్ఎన్ ప్రసాద్, కందుల నాగేశ్వరరావు, రాయల జానకిరామయ్య, బుగ్గినేని సురేష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో ఊహించని అభివృద్ధి

విప్ ఉదయభాను



ముచ్చింతాలలో రోడ్డును ప్రారంభించి ప్రసంగిస్తున్న విప్ ఉదయభాను

ముచ్చింతాల, అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు): ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామాల్లో ఊహించని అభివృద్ధి జరిగిందని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని ముచ్చింతాల నుంచి వత్సవాయి మండలం తాళ్లూరు వరకు రూ.కోటితో నిర్మించిన తారురోడ్డు, అనిగండ్లపాడులో రూ.15లక్షలతో నిర్మించిన సీసీరోడ్లను సోమవారం ఆయన ప్రారంభించారు. జెడ్పీ నిధులు రూ.13లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనిగండ్లపాడు నుంచి శివాపురం, గుమ్మడిదూర్రు రోడ్డు, పెనుగంచిప్రోలు–వేమవరం, పెనుగంచిప్రోలు పోలీస్‌స్టేషన్ సెంటర్ నుంచి శ్రీతిరుపతమ్మవారి ఆలయం వరకు తారురోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. మీ కుటుంబాలకు మంచి జరిగితేనే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకీ ఓటు వేయమన్న దమ్మున్న నాయకుడు జగనన్న అన్నారు. గతంలో అలా చెప్పిన నాయకులే లేరని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి నిరంతరాయంగా అమలు జరగాలంటే జగనన్నకు అందరూ మద్దతు పలకాలని ప్రజలను కోరారు. అనంతరం అనిగండ్లపాడులో ఇటీవల మృతిచెందిన పార్టీ సీనియర్ నాయకుడు యానాల సైదేశ్వరరావు కుటుంబసభ్యులను పరామర్శించారు. అనిగండ్లపాడు, ముచ్చింతాల సర్పంచులు బి.జ్యోతిబ్రహ్మం, జక్కులూరి రాంబాబు, ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, పార్టీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, ఉపాధ్యక్షుడు కొత్తపల్లి పెంటయ్య, మాజీ అధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గంగూరి ప్రసాద్, నూకవరపు శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు పిడికిటి కోటేశ్వరరావు, వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ జాన్‌మియా, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి గుజ్జర్లపూడి వడ్డీకాసు, ముచ్చింతాల గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మల్లెంపాటి జయరామ్, ఎంపీటీసీ సభ్యులు బేరోతుల నాగమణి, ఆలయ డైరెక్టర్లు బోశెట్టి విజయలక్ష్మి, పాలాది వెంకటరమణ, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్ పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

వీరులపాడు: స్థానిక వాసిరెడ్డి హనుమయ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1987–88 పదోతరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వవిద్యార్థులు పాఠశాలకు చేరిన ఉల్లాసంగా గడిపారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలిరెడ్డి, నాటి ఉపాధ్యాయులు మల్లెల సూర్యనారాయణ, జి.వి.నరసింహారావు, వి.నరసింహారావు, చిప్పల వీర్రాజు, ఉమాశంకరరావు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

రూ.2కోట్లతో పోచంపల్లికి తారురోడ్డు

- 30ఏళ్ల సమస్యకు పరిష్కారం
- జాతీయరహదారి నుంచి పోచంపల్లికి మూడు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు
- నేడు రోడ్డును ప్రారంభించనున్న విప్ ఉదయభాను



హైవే నుంచి పోచంపల్లికి ఏర్పాటు చేసిన తారురోడ్డు

పోచంపల్లి(జగ్గయ్యపేట): మండలంలోని పోచంపల్లి గ్రామాని సరైన రోడ్డువసతి లేకపోవడంతో 30ఏళ్లుగా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోచంపల్లికి వెళ్లాలంటే మండలంలోని గౌరవరం నుంచి వెళ్లాల్సి వచ్చేది. రోడ్డు ఇరుకుగా ఉండటంతో ద్విచక్ర వాహనాలు, కార్లు మాత్రమే రాకపోకలు సాగించేవి. రైతులు తమ వ్యవసాయోత్పత్తులను ట్రాక్టర్లు, లారీల ద్వారా ఇళ్లకు తరలించేందుకు సరైన రోడ్డు వసతిలేక మూడు దశాబ్దాలుగా ఇబ్బందులుపడుతున్నారు. ఈనేపథ్యంలో గ్రామస్తులు తమ సమస్యను జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించి నిధులు మంజూరు చేయించారు.

రూ.2కోట్లతో తారురోడ్డు నిర్మాణం..

విప్ ఉదయభాను వినతి మేరకు జిల్లా మైనింగ్ నిధులు రూ.2కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే తారురోడ్డును గౌరవరం గ్రామం మీదుగా కాకుండా 65వ నంబర్ జాతీయ రహదారి పక్కన గల పరసబాట డొంక నుంచి పోచంపల్లి వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర తారురోడ్డును నిర్మించారు. ఈ రోడ్డు నిర్మాణంతో భారీ వాహనాల రాకపోకలకు వీలుగా ఉందని, తద్వారా 30ఏళ్లుగా పంటపొలాల నుంచి వ్యవసాయోత్పత్తులను ఇంటికి చేర్చుకునే క్రమంలో తాము ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారమైందని పోచంపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. తారురోడ్డు నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించిన విప్ సామినేని ఉదయభానుకు పోచంపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

నేడు రోడ్డు ప్రారంభం..

ఈ తారురోడ్డును విప్ ఉదయభాను మంగళవారం ప్రారంభిస్తారని పోచంపల్లి సర్పంచి బూతుకూరి లక్ష్మీనాగిరెడ్డి తెలిపారు. అదేవిధంగా రూ.40లక్షలతో గ్రామంలో నిర్మించే స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రానికి కూడా ఉదయభాను భూమిపూజ చేస్తారని వివరించారు. అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచి కోరారు.

లోఓల్టేజీ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ

జగ్గయ్యపేట: పట్టణంలోని గురుకుల పాఠశాల, విష్ణుప్రియనగర్, కనపర్తినగర్, విద్యానగర్, ఎస్‌జీఎస్ కళాశాల, తొర్రకుంటపాలెం, ఆర్డీవో రోడ్డు, చిల్లకల్లు రోడ్డు, మైహోమ్, పెద్దన్నవీధి ప్రాంతాల్లో లోఓల్టేజీ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్ ఉదయభాను తెలిపారు. తన నివాసంలో సోమవారం ఆయన విద్యుత్‌శాఖ అధికారులతో లోఓల్టేజీ సమస్యపై చర్చించారు. వెంటనే విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. త్వరలోనే రూ.1.10కోట్లతో పనులు చేపట్టి లోఓల్టేజీ సమస్యను పరిష్కరిస్తామని ఉదయభాను వివరించారు.

ముమ్మరంగా జగనన్న ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్

పెనుగంచిప్రోలు: నవరత్నాలు పథకంలో భాగంగా పేదలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందజేసిన ఇళ్లస్థలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పెనుగంచిప్రోలు మండలంలో ముమ్మరంగా సాగుతోంది. పెనుగంచిప్రోలు గ్రామ సచివాలయంతోపాటు ఆయా గ్రామాల్లోని అన్ని సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చురుగ్గా సాగుతోందని తహశీల్దార్ వి.అమ్మాజీ తెలిపారు.

పేదల పక్షపాతి సీఎం జగనన్న

కంచికచర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఈనాలుగేళ్ల తొమ్మిది నెలల కాలంలో రాష్ట్రం అనూహ్యమైన అభివృద్ధిని సాధించిందని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. మండలంలోని పెండ్యాలలో సోమవారం ఆయన 'గడప గడపకు మనప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గ్రామస్తుల యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై లబ్ధిదారులను ప్రశ్నించగా, వారు సంతృప్తి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ గ్రామంలో ఏళ్లనాటి మంచినీటి సమస్యను తమ ప్రభుత్వమే పరిష్కరించిందని గుర్తుచేశారు. ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, ఎంపీటీసీ సభ్యులు షేక్ బడేహజరత్, నాయకులు షేక్ పీర్‌సామియా, నిస్సార్‌పాషా, చాన్‌బహదూర్, షేక్ ఖాజాపాషా, సిద్దిక్‌పాషా, షేక్ గౌస్, జెనిగొర్ల నాగేశ్వరరావు, కోదాటి రామకృష్ణ, వేల్పుల రమేష్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, వీఆర్వోలు కాంతారావు, బ్రహ్మం, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

రేపు సరస్వతీదేవిగా దుర్గమ్మ దర్శనం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీపంచమిని పురస్కరించుకుని 14వ తేదీ బుధవారం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈసందర్భంగా అమ్మవారి మూల విరాట్‌తోపాటు లక్ష్మీగణపతి ప్రాంగణంలో ఉత్సవ మూర్తిని సరస్వతీదేవిగా అలంకరించనున్నారు.

ముస్లింల రిలేదీక్షలకు ఉదయభాను సంఘీభావం



ముస్లింల రిలేదీక్షలకు సంఘీభావం తెలుపుతున్న విప్ ఉదయభాను

జగ్గయ్యపేట: షాదీఖానా నిర్మాణ పనులను టీడీపీ నాయకులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ముస్లింలు చేపట్టిన రిలేనిరాహార దీక్షలు మూడోరోజుకు చేరాయి. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సోమవారం దీక్షాశిబిరాన్ని సందర్శించి ముస్లింలకు తన సంఘీభావాన్ని తెలిపారు. ఈసందర్భంగా విప్ ఉదయభాను మాట్లాడుతూ శాంతినగర్ సమీపంలోని పుట్టబజారులోరూ.ఆరు కోట్ల విలువ చేసే స్థలంలో షాదీఖానా నిర్మిస్తుంటే కొందరు టీడీపీ నాయకులు తట్టుకోలేక కోర్టుకు వెళ్లి పనులను అడ్డుకోవడంపై మండిపడ్డారు. ప్రజలకు మంచి చేస్తుంటే కోర్టులను ఆశ్రయించి పనులను అడ్డుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. టీడీపీ నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలకు మంచిచేసి తీరుతామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో షాదీఖానా ప్రెసిడెంట్ బాషా, నాయకులు రస్‌హుసేన్, షేక్ మొహిద్దీన్, ఫిరోజ్‌ఖాన్, అక్బర్‌ఖాన్, షేక్ మస్తాన్, ముస్తఫా, జుబేర్, మీరా తదితరులు పాల్గొన్నారు.

ఫౌంటెయిన్ పనుల పరిశీలన..

పట్టణంలోని మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం చుట్టూత రూ.11లక్షలతో ఏర్పాటు చేస్తున్న వాటర్ ఫౌంటెయిన్, సుందరీకరణ పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

పెత్తందార్ల పోషణే చంద్రబాబు లక్ష్యం

ఎంపీ కేశినేని నాని



డాక్టర్ అబ్దుల్‌కలామ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ నాని, ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు, అవినాష్, సిరాజుద్దీన్

కంచికచర్ల : పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్షల కోట్ల నిధులు కేటాయిస్తుండగా, పెత్తందారులను పోషణే లక్ష్యంగా టీడీపీ అధినేత చంద్రబాబు పనిచేస్తుంటారని ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) ఎద్దేవా చేశారు. మండలంలోని పరిటాల గ్రామ సచివాలయం వద్ద నేషనల్ హైవే పక్కన ఏర్పాటు చేసిన జాతీయ నాయకులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మా జ్యోతిరావ్‌పూలే, మాజీరాష్ట్రపతి ఏపీజే అబ్దుల్‌కలాం, మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్‌లతోపాటు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను ఆయన ప్రారంభించారు. పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ 2018లో ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని చంద్రబాబు తనను ఆదేశించారని, అయితే ఆ సమయంలో చంద్రబాబు పార్టీలో ఉన్నందునే ఆ తప్పుచేశానన్నారు. కేవలం లోకేష్‌ను సీఎంను చేసేందుకు చంద్రబాబు పరితపిస్తున్నారని విమర్శించారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు పార్టీ గెలవదని జోస్యం చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే జగన్‌మోహనరావు ఎంతో సేవ చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ పరిటాలలో రెండు గ్రామ సచివాలయాల ద్వారా సీఎం జగనన్న ప్రభుత్వ డీబీటీ రూపంలో గ్రామ ప్రజలకు రూ.55కోట్ల మేర లబ్ధి చేకూర్చిందని తెలిపారు. ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రభుత్వానికి, గత చంద్రబాబు ప్రభుత్వానికి మధ్య తేడాను గమనించిన ప్రజలు, తిరిగి మరోసారి సీఎం జగనన్నను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. వైఎస్సార్ సీపీ విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మరోసారి అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. మోటివేషనల్ స్పీకర్ మహ్మద్ సిరాజుద్దీన్, ఎంపీపీ మలక్‌బషీర్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ చింతా రవీంద్రనాథ్, జడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, అమర్లపూడి కీర్తిసౌజన్య, సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న, ఎంపీటీసీ సభ్యులు కర్ల రాధిక, మాగంటి వినయ భూషణరావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం, ఆర్బీకే ప్రారంభం



గ్రామసచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

పరిటాల(కంచికచర్ల) : మండలంలోని పరిటాలలో రూ.58లక్షలతో నిర్మించిన గ్రామసచివాలయం, రైతుభరోసా కేంద్రం(ఆర్బీకే)ను ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్ సోమవారం ప్రారంభించారు. ముందుగా ఎంపీ, ఎమ్మెల్యేలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామసమీపంలోని నేషనల్ హైవే పక్కన కొలువై ఉన్న ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద ఘనస్వాగతం పలికారు. ఎంపీ, ఎమ్మెల్యేలను గజమాలతో సత్కరించారు. ఎంపీ కేశినేని మాట్లాడుతూ గత ప్రభుత్వహయాంలో చంద్రబాబు, రాష్ట్రస్థాయిలో ఉన్న ఏకై క సచివాలయాన్ని కూడా పూర్తిస్థాయిలో నిర్మించలేకపోయారని ఎద్దేవా చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రెండువేల జనాభాకు ఓ గ్రామ, వార్డు సచివాలయాన్ని ఏర్పాటు చేసి పాలనను ప్రజల ముంగిటకే తీసుకువచ్చారని కొనియాడారు.

ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు అన్నిరకాల పౌరసేవలు అందుతున్నాయని వివరించారు. ఆర్బీకే ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతోందన్నారు. నందిగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు చెప్పారు. నియోజవకర్గంలోని ఎనోన దీర్ఘకాలిక సమస్యలను సీఎం జగనన్న సహకారంతో పరిష్కరించినట్లు వివరించారు. ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య సాధనే లక్ష్యంగా సీఎం జగనన్న సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగనన్నను మరోసారి ఆశ్వీరదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, ఎంపీపీ మలక్‌బషీర్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ చింతా రవీంద్రనాథ్, జడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, అమర్లపూడి కీర్తిసౌజన్య, సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న, ఎంపీటీసీ సభ్యులు కర్ల రాధిక, సొసైటీ అధ్యక్షుడు మాగంటి వినయభూషణరావు, మాజీ సర్పంచి వల్లపు సాంబ, నాయకులు మార్త శ్రీనివాసరావు, కర్ల రామకృష్ణ, ఏసుబాబు, యద్దనపూడి విజయారావు, మంగలపూడి కోటిబాబు, వేల్పుల రమేష్ పాల్గొన్నారు.

ఆలయానికి రూ.49.24లక్షల ఆదాయం



వ్యాపారాల నిర్వహణ హక్కులకు వేలం నిర్వహిస్తున్న ఆలయ అధికారులు

పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మవారి ఆలయం వద్ద వివిధ వ్యాపారాలు నిర్వహించుకునేందుకు సోమవారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ వేలం ద్వారా ఆలయానికి రూ.49.24లక్షలకు పైగా ఆదాయం సమకూరినట్లు ఈవో కె.రమేష్‌నాయుడు తెలిపారు. ఏడాదిపాటు ఆలయం వద్ద పొంగలి షెడ్స్ నిర్వహణ, పొంగలి తయారీ సామగ్రి అమ్ముకునే హక్కును(మట్టి కుండలు మినహా)రూ.28,54,000లకు పచ్చల శివప్రసాద్, పొంగలి షెడ్ల వద్ద మట్టికుండలు విక్రయించుకునే హక్కును రూ.16,00,299లకు సూరంపల్లి సుబ్బారావు, ఐస్‌క్రీం విక్రయించుకునే హక్కును రూ.4,70,000లకు కె.అజయ్‌కుమార్ హెచ్చు పాటదారులుగా నిలిచి దక్కించుకున్నట్లు వివరించారు.ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ పట్టాభిరామయ్యకు సత్కారం



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ గురునానక్ కాలనీలోని ఎన్ఏసీ కళ్యాణ మండపంలో సోమవారం రాత్రి సీనియర్ డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య మిత్ర బృందం ఏర్పాటు చేసిన వృత్తి విరామ అభినందన సత్కార సభకు సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, డాక్టర్ జయప్రకాష్ నారాయణ, కామినేని శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. డాక్టర్ పట్టాభిరామయ్యను మిత్ర బృందం ఘనంగా సత్కరించింది. జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ వైద్య రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన కామినేని పట్టాభిరామయ్య ఆదర్శప్రాయుడని అన్నారు. విలువలతో కూడిన జీవితాన్ని ప్రారంభించిన ఆయన వైద్య రంగంలో విశేషమైన సేవ చేశారని కొనియాడారు. నిబద్ధత కలిగిన వ్యక్తిగా సమాజానికి నిస్వార్థ సేవలందించారని పేర్కొన్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ